# బతుకమ్మ

17 డిసెంబర్ 2023

index

## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ




| | |
|---|---|
| మీ ముఖం జాగ్రత్త! | 8 |
| లైఫ్‌స్టైల్ సార్ | 5 |
| నయా మాల్.. | 11 |
| కథ.. | 16 |
| జాయ సేనాపతి.. | 22 |



కార్‌వాన్ కబుర్లు 13


# తెలంగాణ సినిమా పితామహుడు

ఆత్మీయ వాక్యం



హైదరాబాదులో సినిమాల నిర్మాణం నిజాం చొరవ వల్లనే జరిగింది. ఇందుకు సినిమా టెక్నీషియన్లు, వ్యాపారులు కృషిచేశారు. కానీ వారు స్థానికేతరులు కావడం వల్ల ఇక్కడ ఎంతో కాలం ఉండలేక పోయారు. అయితే హైదరాబాదులో నిజాం సినిమాలతో సాంస్కృతికపరమైన ముందడుగు వేయాలనుకున్నారు. తమకున్న ఆధునిక ఆలోచనలు, బ్రిటిష్ ప్రభుత్వంతో సన్నిహితంగా ఉంటున్న నేపథ్యం జోడించి సినిమాలతో తన స్థాయిని పెంచుకోవాలనుకున్నారు. అయితే ధీరేన్ గంగూలీ దృష్టిలో కలకత్తాలో కన్నా హైదరాబాదులో మూకీల నిర్మాణానికి అనుకూలమైన, మెరుగైన వనరులున్నా, ఇక్కడి రాజకీయ–సామాజిక పరిస్థితులు సినిమా రంగాన్ని ముందుకు సాగనివ్వలేదు.

**ధీరేన్ గంగూలీ బెంగాలీవాడు కదా! తెలంగాణ సినిమాకు పితామహుడెట్ల అవుతాడు? అనే సందేహం ఎవరికైనా రావచ్చు. అతను ఎక్కడివాడైనా కావచ్చు. కానీ సినిమాలు తీసింది తెలంగాణ గడ్డమీద కనుక అతడిని తెలంగాణ సినిమాకు పితామహునిగా కీర్తించడంలో ఎలాంటి తప్పలేదు.**

ధీరేన్ గంగూలీ హైదరాబాదు స్టేట్‌లో నటునిగా, సినీ పరిశ్రమ వ్యవస్థాపకునిగా, మేకప్‌మెన్, సినీ ఎగ్జిబిటర్, పంపిణీదారునిగా బహుముఖీనంగా తన పాత్ర పోషించారు. వీటితోపాటు స్త్రీలను సినిమాలో చూపించటానికి ఒప్పించటంలో ఆయన కృషి ఎంతైనా ఉంది. తన సినిమాలకు సోదరుని ఆర్థిక సహాయం తీసుకోవడమేగాక, తన భార్యను మూకీలలో నటింపజేశారు. ధీరేన్ గంగూలీ హైదరాబాదులో ఉన్నది సుమారు రెండేళ్ళు మాత్రమే. కానీ ఆయన తెలంగాణలో మూకీ సినిమాల నిర్మాణానికి ఆద్యుడుగా నిలిచాడు. ఆ విధంగా తెలంగాణ సినిమా పితామహుడైనారు. ధీరేన్ గంగూలీ బెంగాలీవాడు కదా! తెలంగాణ సినిమాకు పితామహుడెట్ల అవుతాడు? అనే సందేహం ఎవరికైనా రావచ్చు. అతను ఎక్కడివాడైనా కావచ్చు. కానీ సినిమాలు తీసింది తెలంగాణ గడ్డమీద కనుక అతడిని తెలంగాణ సినిమాకు పితామహునిగా కీర్తించడంలో ఎలాంటి తప్పులేదు. పైగా తన జాతికి ఎవరు సేవచేసినా తలకెత్తుకునే తత్వం తెలంగాణది.

**('లోటస్ ఫిలిం కంపెనీ - హైదరాబాదు' పుస్తకం నుంచి. రచన : హెచ్. రమేశ్‌బాబు)**

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.


**పోస్టు ద్వారా**

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com